వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



బుధవారం 11 డిసెంబర్ 2024


## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

**సంబేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం సంబేపల్లి మండలం పిఎన్ కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన తప్పక పాటించి విధులు నిర్వహించాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు తప్పకుండా మెనూ ప్రకారం భోజన ఇవ్వాలన్నారు.



## బల పడిన అల్పపీడనం

### జిల్లాలో మరో మూడు రోజులు వర్ష ముప్పు.

**రాజంపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**



అల్పపీడనం మరింతగా బలపడి రానున్న 24గంటలో తమిళనాడు తీరాన్ని తాకనుందని దీనివలన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసి ఉమ్మడి జిల్లాలైన కడప అన్నమయ్య జిల్లా లలో రాబోవు మూడు రోజులపాటు వర్షాల ముప్పు వాటిల్లినుందని,అన్నమయ్య జిల్లా వాతావరణ కేంద్రం ద్వార కలెక్టరు కార్యాలయం నుంచి సమాచారాన్ని సంబంధిత అధికారి మంగళవారం వాతావరణ కేంద్రం ద్వార తెలియ జేయడం జరిగింది. ఈ విషయాన్ని జిల్లాల ప్రజలకు ముందే సమా చారం అందుకున్న మేరకు తెలియజేయడము జరిగిందని తెలిపారు.

# 45 రోజుల్లో అర్జీలు పరిష్కారాన్ని కృషి చేయండి

**సంబేపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త**

ప్రజల భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 45 రోజుల్లో వెనుతులు పరిష్కారాలు చూపుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం సంబేపల్లి మండలం పిఎన్ కాలనీ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మండల నాయకులు అధికారులతోకలిసి ప్రజల నుండి వినతల స్వీకరించారు కార్యక్రమంలో ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి మండేపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో ప్రజలు ఇచ్చిన అర్జీలలో సత్వర పరిష్కారానికి వీలైన వి వెంటనే పరిష్కరిస్తామన్నారు తక్షణమే పరిష్కరించలేనివి పరిశీలించి 45 రోజుల్లో తప్పక పరిష్కరిస్తామని తెలియజేశారు గడిచిన 5 ఏళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యలు అధికమయ్యాయి అన్నారు కొందరు దౌర్జన్యాలతో తమ భూములు ఆక్రమించుకుంటున్నారు అంటూ బాధితులు తమ ప్రభుత్వానికి వివిధ కార్యక్రమాల ద్వారా వినతి పత్రాలు అందజేశారన్నారు భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు శ్రీకారం చుట్టిందన్నారు ఈ సదస్సులో గ్రామీణ ప్రజలకు రైతులకు గొప్ప సదవకాశమని ఈ సదస్సులను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని కోరారు జిల్లాలోనే రెవెన్యూ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసే భూ సమస్య పరిష్కారానికి సిద్ధ శుద్ధితో పనిచేయాలన్నారు అధికారుల రెవెన్యూ సదస్సుల వచ్చిన ప్రతి అర్జీని క్షుణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలన్నారు ఇందులో ఒక అర్జీని కూడా మిస్ చేయకూడదని ఆయన అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో అధికారులు ఆర్డీవో శ్రీనివాసులు తాసిల్దార్ వెంకటేష్ మాజీ జడ్పిటిసి మాజీ జడ్పిటిసి మల్లు నర్సారెడ్డి మాజీ సర్పంచ్ శశిధర్ రెడ్డి మండల నాయకులు రవీంద్రారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి నాగేశ్వర్ నాయుడు శివప్రసాద్ రెడ్డి నూరు ఎకరాల రంగారెడ్డి అఖండ నాయక్ మల్లికార్జున్ రెడ్డి తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



## గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు మంత్రి

**చిన్నమండెం, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**



మంగళవారం మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి చిన్నమండెం పర్యటనకు వెళుతున్న సందర్భంగా కొత్తపల్లి గ్రామ ప్రజలు మంత్రి కారును దారిలో ఆపి తమ గ్రామంలో సిమెంటు రోడ్లు, పెన్షన్లు, డ్రైనేజీ కాలవలు, వీధిలైట్లు, ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. దీంతో మంత్రి కొత్తపల్లి గ్రామ ప్రజల సమస్యలను ఓపికగా విని ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. దీంతో కొత్తపల్లి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దఏత్తున తెలుగు దేశం శ్రేణులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న 18 మంది అరెస్ట్

### రూ.1.30లక్షల విలువైన గంజాయి స్వాధీనం



నిందితుల అరెస్ట్ చూపుతున్న డిఎస్పీ, సిఐలు

**మదనపల్లెక్రైం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

గంజాయి విక్రయిస్తున్న 18 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మదనపల్లె డిఎస్పీ కొండయ్యానాయుడు తెలిపారు. నిందితుల నుంచి రూ.1.30లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పుంగనూరుకు చెందిన అవుల నరసింహులు (55), రెడ్డెమ్మ (53), చిన్నయ్య (19), హర్షవర్ధన్ (21), కార్తిక్‌పవన్ (21), ఆవుల లక్ష్మయ్య (42), ఎరుకల రమణమ్మ (46), జయబున్నీసా (62), సైపుల్లా (19), నరసింహులు (37), గుర్రంకొండ మహమ్మద్ రఫీ (19), భారతి (18), నవీన్‌కుమార్ (23), ముజీబ్‌ఖాన్ (20), ప్రశాంత్‌కుమార్‌రెడ్డి (25), సురాజ్‌బాషా (30)లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా మదనపల్లెలో గంజాయి విక్రయదారుల కోసం విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. గంజాయి వినియోగించేవారిలో మైనర్లు కూడా వుండటంతో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి విడిచిపెట్టడం జరిగిందన్నారు. అలాగే గంజాయి వినియోగదారుల నుంచి సేకరించిన వివరాలతో 18 మంది విక్రయదారులను గుర్తించటం జరిగిందన్నారు. వారందరిని కురబలకోట మండలం అంగళ్లు సమీపంలోని రైల్వే బిడ్జి వద్ద గంజాయి విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకోవటం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి 4.5కిలోల గంజాయిని, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు. గంజాయి తనిఖీల్లో పాల్గొని నిందితులను అదుపులోకి తీసుకున్న సిఐలు, ఎరిసావల్లి, రామచంద్ర, రమేష్, ఎస్ఐలు దిలీప్‌కుమార్, హరిహరప్రసాద్, రహీముల్లా, సిబ్బంది పురుషోత్తం, చంద్రప్పలను డిఎస్పీ అభినందించారు. వీరికి రివార్డు కోసం ఉన్నతాధికారులకు సిఫార్స్ చేస్తామన్నారు.

## రోడ్లు ఆక్రమిస్తే నోటీసులు ఇవ్వాలా...?

### : గోపవరం తహశీల్దారు త్రిభువన్ రెడ్డి, కమిషనర్ నరసింహారెడ్డి

**బద్వేలు, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**



పట్టణంలోని రూపరాంపేట శివాలయం రోడ్డులో రోడ్డు ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న వాటిపై చర్య తీసుకుంటే దానికి నోటీసులు ఇవ్వలేదంటూ న్యాయవాది బార్ అసోసియేషన్‌ను తప్పుదోవపట్టించడం దురదృష్టకరమని గోపవరం తహశీల్దారు త్రిభువన్‌రెడ్డి, బద్వేలు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితం శివాలయం రోడ్డు సర్వేనెంబరు 855లో రోడ్డు రస్తాను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతుంటే ఫిర్యాదులు వెల్లువెత్తాయన్నారు. ఆర్డీవో ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది నిర్మాణాలు చేపడుతున్న రోడ్డును అడ్డుకోగా వారు విధులలో ఉన్న తమపై దుర్భాషలాడినప్పటికీ ఏమి మాట్లాడకుండా మౌనంగా ఉన్నాం. రోజురోజుకు నిర్మాణాలుచేపడుతుంటే ఆర్డీవో ఆదేశాల ప్రకారం నిర్మాణం తొలగించాం.సర్వేనెంబరు 857/2బిలోని వాటికి మాత్రమే ఎన్ఓ సీఇచ్చామని 855 సర్వేనెంబరుకు ఎలాంటి ఎన్ఓసీలుగాని, పత్రాలుగాని ఇవ్వలేదని వీధిరోడ్లు ఆక్రమిస్తుంటే నోటీసులు ఇచ్చి తొలగిస్తామా అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని న్యాయవాదులు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని అక్కడ ఆ స్థలంలో ఓ న్యాయవాది పాత్ర ఉన్నప్పటికీ మేము చర్య తీసుకోకుండా కేవలం నిర్మాణం మాత్రమే తొలగించామని ఆ న్యాయవాది బార్ అసోసియేషన్‌ను తప్పుదోవ పట్టించడం దురదృష్టకరమన్నారు. వీదిరస్తాలు, రోడ్లు ఆక్రమిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. పట్టణ అభివృద్ధికి సహకరించాలి గాని, ఇలా అడ్డు తగిలితే అభివృద్ధి కుంటుపడదా, అయి నా వీధిరోడ్లు ఎలా ఆక్రమిస్తారని రెవెన్యూ రికార్డుల ప్రకారం అది వీధిరస్తా అని పక్కా కనపడుతున్నట్లు స్పష్టం చేశారు.

## నోటీసులు ఇవ్వకుండా తొలగింపుపై న్యాయవాదుల నిరసన

**బద్వేలు, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**



పట్టణంలోని రూపరాంపేట శివాలయం రోడ్డులోని సర్వేనెంబరు 855లోఅక్రమ నిర్మాణాల పేరుతో కమిషనర్ పోటీసులు ఇవ్వకుండా నిర్మాణాలు కూల్చివేయడంపై న్యాయవాదులు ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయవాది శ్రీధర్‌నాయుడుకు చెందిన స్థలంలో నిర్మాణాలు తొలగించడం, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో బార్ అసోసియేషన్ తీర్మాణం ప్రకారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగాబార్ అసోసియేషన్ సభ్యులు బ్రహ్మానందరెడ్డి, పీవీఎన్.ప్రసాద్, రాజేశ్వరరావు, ఆర్.ఆర్.వర్మ, క్రిష్ణ , రవిచంద్రలుమాట్లాడుతూ అక్రమ నిర్మాణాలపేరుతో మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వకుండా తొలగిస్తే ఒక న్యాయవాది పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. పట్టణంలో ఎన్ని ఆక్రమణలు జరిగినప్పటికీచర్యలు తీసుకోకుండా కేవలం ఒక న్యాయవాది నిర్మాణం చేపడుతుంటే రోడ్డుపేరుతో నిర్మాణం తొలగించడం దురదృష్టకరం. అవసరమైతే నోటీసులు జారీ చేసి సంజాయిషీ ఇచ్చాక అపుడు నిర్మాణాలు తొలగించాలిగాని, అధికారం ఉందికదా అని ఇలా చేయడం బాధాకరమన్నారు. అంతేకాకుండా చెరువులలో, కుంటలలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాపట్టించుకోలేదు. డీకేటీలలో అక్రమ లే అవుట్లు వేసినా పట్టించుకోలేదు. సమాజంలో ఒక గౌరవవృత్తిలో ఉన్న న్యాయవాది నిర్మాణం చేపడుతున్నారని తెలిసినా తొలగించడమే అభ్యంతరకరంగా ఉందన్నారు. నిర్మాణాలు తొలగించిన జేసీబీకి ఇంతవరకు రిజిస్ట్రేషన్ లేదని, ఇలా దొంగ వాహనాలతో అక్రమంగా తొలగించడం ఎంతవరకు సమంజసమన్నారు. వీటన్నింటిపై త్వరలో వివరాలతో తెలియజేస్తామని కమిషనర్ తీరుకు నిరసనగా విధులు బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సూర్య, శ్రీనివాసులు, దీప్తి పవార్, చక్రి,బాబు తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత పఠన పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపిక

**వేంపల్లి, డిసెంబరు 10, ప్రభాతవార్త :**



వేంపల్లి శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థిని పి. హిమ శ్రీ స్నిగ్ధ భగవద్గీత పఠన పోటీలలో తన అసామాన్య ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనది. ఈ పోటీలలో జోనల్ స్థాయిలో కొన్ని వేలమంది పాల్గొనగా గ్రేడ్ సి విభాగంలో ప్రథమ స్థానం కైవసం చేసుకొని రాష్ట్ర స్థాయికి అర్హత సాధించింది. ఈ విజయానికి కారణమైన విద్యార్థిని స్నిగ్ధకు పాఠశాల చైర్మన్ బి. చక్ర పాణి రెడ్డి అభినందిస్తూ. .స్నిగ్ధ విజయం మాకు గర్వకారణం, అలాగే భవిష్యత్తులో ఆమె మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అంతేకాకుండా, ఈ తరహా కార్యక్రమాలు పిల్లల్లో ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందిస్తూ ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో సంస్కారాలు, నైతిక విలువలు పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

## నేడు మంగళ హారతులు

**తంబళ్లపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

ధర్మ ప్రచార పరిరక్షణలో భాగంగా బుధవారం సాయంత్రం ప్రతి హిందూ కుటుంబం నుంచి ఆలయాలలో పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి కర్పూర హారతులు ఇవ్వాలని అన్నమయ్య జిల్లా ధర్మ ప్రచారక్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గీతా జయంతిలో భాగంగా జనవరి 5వ తేదీ విజయవాడలో జరిగే హైందవ శంఖారావ కార్యక్రమానికి హిందూ సమాజం తరలిరావాలన్నారు.

## సుచి శుభ్రతపై సర్పంచ్‌కు అవార్డు

**దువ్వూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గుడిపాడు గ్రామ సర్పంచ్ మహబూబ్ షరీఫ్‌కు సుచి శుభ్రతపై అవార్డు, ప్రశంసా పత్రంను అందజేశారు. మంగళవారం కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీఈఓ ఓబులమ్మ, డీపీఓ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సర్పంచ్ మహబూబ్ షరీఫ్‌ను సన్మానించి అవార్డును అందజేశారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సంధర్భంగా గుడిపాడు గ్రామ సచివాలయం వద్ద కట్యూనిటి శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణం, వినియోగం గ్రామ ప్రజలకు వినియోగించడంలో మెరుగైన ఫలితాలు సాధించడంతో ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఏఈ శివకుమార్, కార్యదర్శి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



## నేడు నోటిఫికేషన్ విడుదల

**దువ్వూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 6నీటి సంఘాలకు బుధవారం ఆయా కేంద్రాల్లో ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ జారీ చేస్తారని తహసీల్దార్ ఇక్బాల్ బాష తెలిపారు. బుధవారం ఇడమడక సచివాలయంలోనూ అలాగే దువ్వూరు కేసీ కెనాల్ నీటి సంఘం చెరువు నీటి సంఘానికి దువ్వూరు గ్రామ సచివాలయంలోనూ అలాగే మాసనపల్లె నీటి సంఘానికి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు అన్నపుసాత్ర పల్లె నీటి సంఘానికి గ్రామ సచివాలయం నందు, అలాగే చింత కుంటలో ఉన్న కేసీ నీటి సంఘానికి, చెరువు నీటి సంఘానికి ఉర్దూ హైస్కూల్ నందు ఆయా ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ విడుదల చేస్తారని తెలిపారు. 14వ తేదిన నామినేషన్ తీసుకోవడం, పరిశీలించడం, ఉప సంహరణ తర్వాత నీటి సంఘం అధ్యక్ష ఎన్నిక సాయంత్రం 5గంటల లోపల ముగుస్తుందన్నారు. దీనికి గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.







## అన్నదాతను నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం

### ఈనెల 13న కలెక్టరేట్ ముట్టడి : ఆకేపాటి



**రాజంపేట అర్బన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

కుటుంబ ప్రభుత్వం అన్నదాతలను నెట్ట నిల్వానా ముచ్చేసిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక ఆకేపాటి భవన్లో ఈనెల 13న వైసిపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు కలెక్టరేట్ ముట్టడి గోల పత్రాలను అమర్నాథ్ రెడ్డి ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. అందుకే రైతులను చైతన్యవంతం చేసి వారికి జరుగుతున్న మోసాన్ని వివరించేందుకే ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు జావిద్ అలీ, దండు గోపి ,సుబ్బరాజు, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని

# ప్రజలకు తెలియజేయాలి



**రాజంపేట అర్బన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొనేలా రాజంపేట మున్సిపాలిటీలో అధికారులు కృషి చేయాలని బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ కోరారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావును ఆయన కలిశారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకం ప్రజలకు చేరేలా ప్రచారం కల్పించి అర్హులైన వారిని గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో పురపాలక పరిధిలో కేవలం 34 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని, పథకం పట్ల అవగాహన లేకనే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని ఆవేదన చెందారు. ఈ పథకం కింద స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే పేదవారికి కేంద్ర ప్రభుత్వం 2.50 లక్షలు అందజేస్తుందని తెలిపారు. ఇటీవల కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ విజయవాడ పర్యటన సందర్భంగా ఆయనకు అందిన వినతుల మేరకు ఈ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రూ 4 లక్షలు మంజూరు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తక్షణమే స్పందించిన మునిసిపల్ కమిషనర్ నాగేశ్వరరావు అప్పటికప్పుడే పురపాలక శాఖ అధికారులతో సమీక్షించి పిఎంజేఏవై పథకం పట్ల పురపాలక పరిధిలో మైకుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వీలైనంత మార్గాల ద్వారా ప్రచారం కల్పించే విధంగా చర్యల తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్ పునరుద్ధించండి

**వేంపల్లి, డిసెంబరు 10, ప్రభాతవార్త :**

బ్రాహ్మణ కార్పొరేషన్ ను పునరుద్ధరించాలని బ్రాహ్మణ కార్పొరేషన్ కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుప్రసాదరావు మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర బడ్జెట్ లో రూ.270 కోట్లు బ్రాహ్మణ సంక్షేమానికి కేటాయించడం హర్షనీయమని అయితే ఆ నిధులు సక్రమంగా బ్రాహ్మణులకు వినియోగం కావాలంటే ఇప్పటికే మూతపడిన బ్రాహ్మణ కార్పొరేషన్ పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కొంతమంది నాయకులు బ్రాహ్మణ కులాన్ని బిసి కులంలో కలిపి బ్రాహ్మణ వృత్తులను కులవృత్తులుగా చూపి రుణాలు మంజూరు చేయాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. కులవృత్తి కింద గ్లాసు ఉద్దిరిన రుణముగా ఇస్తారా అని ప్రశ్నించారు. బ్రాహ్మణ కులంలో ఎంతోమంది ఉన్నత చదువులు చదివిన యువతి, యువకులు నిరుద్యోగులు గా ఉన్నారని, మహిళలు చదువుకుని ఇంటి దగ్గరే ఉంటున్నారని వారి సంక్షేమం కోసం వివిధ పథకాలను ప్రవేశపెట్టి సబ్సిడీ రుణాలను మంజూరు చేస్తే ఆర్థికంగా వారిని ముందుకు తెచ్చినట్లు ఉంటుందని అన్నారు బ్రాహ్మణ కార్పొరేషన్ ను పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు వినతిపత్రాలు ఇచ్చి త్వరితగతిన కార్పొరేషన్ అందుబాటులోకి వచ్చేటట్లు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అంగళ్ళులో భూ వివాదం పునరావృతం



**కురబలకోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**

కురబలకోట మండలం అంగళ్ళు గ్రామంలోని ముంబై-చెన్నై రహదారి పక్కలో భూవివాదాలు పునరావృతం అవుతున్నాయి. మంగళవారం తంబళ్ళపల్లెకు చెందిన టిడిపి వర్గీయులు అంగళ్ళు గ్రామ సర్వే నెంబర్ 220లో కొంత భూమిని స్వాధీనం చేసుకొని చుట్టూ పెంచింగ్ వేశారు. ఆ భూమికి సంబంధించి తుమ్మచెట్లపల్లెకు చెందిన ఓ రైతుకు పాసుపుస్తకం ఉంది. అతనికి మద్దతుగా ఈ భూమిని స్వాధీనం చేసుకొన్నట్లు చెబుతున్నారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో ముదివేడు పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. గతంలో ఇదే భూమిపై పలుమార్లు వివాదాలు చెలరేగాయి.

## ఫసల్ భీమా యోజన రైతులకు అందేనా?

**తొండూరు, డిసెంబరు 10, ప్రభాతవార్త :**

ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమాను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని. ముందుగా రైతులంతా కామన్ సర్వీస్ సెంటర్ లలో వివరాలు నమోదు చేయించి నామమాత్రపు రుసుం చెల్లిస్తే చాలని ఊదర కొట్టి తీరా ప్రీమియంలు చెల్లించే సమయానికి రీ సర్వే చేసిన భూములకు మాత్రమే ప్రీమియం తీసుకుంటూ రీ సర్వే కాని భూములని అగమ్యగోచరంగా రైతులను వదిలేసిన దుస్థితి ఉందని రైతులు వాపోతున్నారు, ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితిలో రైతులు ఉన్నారు, అధికారులు మాత్రం అందరూ అర్హులు అని చెప్పడంతో రైతులు సర్వీస్ కేంద్రాలల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో ధర్నాకు దిగుతామని రైతులు తెలిపారు.



## విద్యాలయల మాటున భూ దోపిడినా?

**రాజంపేట అర్బన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త**



విద్యాలయల మాటున భూ దోపిడి చేసినా, చెరువులు ఆక్రమించినా రెవెన్యూ అధికారులు పట్టించుకోరా అని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పోలి శివకుమార్ ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్,సబ్ కలెక్టర్ కు పిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమాచార్య విద్యా సంస్థల ఆక్రమణలపై విద్యాశాఖ మంత్రికి పిర్యాదు చేస్తామని, జిల్లా రెవిన్యూ అధికారుల వ్యవహార శైలి ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకునేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. లేదంటే తామే ప్రత్యక్ష కార్యాచరణ రూపొందించి ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి కి టిఎన్ఎస్ఎఫ్ తరపున అతి త్వరలోనే అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బాలాజీ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందిచడం మన కర్తవ్యం

**రాయచోటి డిసెంబర్ 10 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఇ ఎస్. రమణ మంగళవారం రాయచోటి సర్కిల్ ఆఫీస్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్తో పాటు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఇంజనీర్లు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించడం జరిగినది. కొత్తగా ఏర్పడిన సర్కిల్లో వున్న సమస్యల పైన అన్ని డివిజన్ అధికారులతో చర్చించడం జరిగింది. సర్కిల్ పరిధిలో ని వినియోగదారులకు మెరుగైన సేవలు అందిచడం మన కర్తవ్యం అని తెలిపారు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని,రైతులకు ఎటువంటి సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిచడంలో ఎలాంటి ఇబ్బందులున్న నా దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్కు సంబందించిన సర్దుబాట్ల గురించి రాయచోటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. యుగంధర్లో చర్చలు జరిపారు. చాలా మంది ఉద్యోగులు ఎస్ఇకి జాయినింగ్ లెటర్స్ ఇచ్చి జాయిన్ అయ్యారు.

## జమిలి ఎన్నికల నిర్ణయం అనవసరం

**వేంపల్లి, డిసెంబరు 10, ప్రభాతవార్త :**

జమిలి ఎన్నికల నిర్ణయం అనవసరం, అసాధ్యం, ఆచరణ సాధ్యం కాదని, ఇది పిచ్చి తుగ్లక్ నిర్ణయం అని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, అన్నారు. వేంపల్లి లో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే 18 రాజ్యాంగ సవరణలు చేయాలని తెలిపారు. రాజ్యాంగ సవరణలు చేయాలంటే పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ వుండాలి.ప్రస్తుత పరిస్థితిలో ఇది అసాధ్యం అన్నారు. లోక్ సభలో మొత్తం సభ్యుల సంఖ్య 543. మూడింట రెండు వంతుల మెజారిటీ రావాలంటే 362 మంది సభ్యుల మద్దతు కావాలని తెలిపారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి సభ్యుల సంఖ్య 293. తక్కువగా వున్నది 69 మంది అని తెలిపారు. అదే పరిస్థితి రాజ్య సభలో కూడా.మొత్తం సభ్యుల సంఖ్య 245. కావలసింది 164. విదీతి కు ఉన్నది121.కొరత 43. కాబట్టి రాజ్యాంగ సవరణ సాధ్యం కాదు.జమిలి ఎన్నికలు అసాధ్యం అన్నారు. ఎన్నికల ఖర్చు తగ్గుతుందనడం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అభివృద్ధికి అడ్డు వస్తోందనడం కూడా సాకు మాత్రమే అన్నారు. ఇప్పటికైనా జమిలి ఎన్నికల నిర్ణయాన్ని మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి.

## సొంత ఖర్చులతో మందులు పంపిణీ



**తొండూరు, డిసెంబరు 10, ప్రభాతవార్త :**

తొండూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం డాక్టర్ రేష్మా ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ రేష్మా మాట్లాడుతూ అన్ని గ్రామాల నుండి వచ్చిన గర్భవతులకు గర్భస్థ పరీక్షలు, రక్తపోటు, మధుమేహం. హిమోగ్లోబిన్ పరీక్షలు, రక్త హీనత కల్గిన ఐరన్ సుక్రోజ్ మందులు, ఐరన్ మాత్రలు, కాల్షియం మాత్రలు అందించారు. అలాగే రక్త వృద్ధి కొరకు గర్భవతులందరికి డాక్టర్ రేష్మా సొంత ఖర్చులతో ఉచితంగా చిక్కీలను అందచేశారు.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరులో సాధారణ కాన్పులు చేయుటకు సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఆసుపత్రి లో కాన్పులు అయిన వారికి ఉచిత రవాణా, ఉచిత డెలివరీ, ఉచిత మందులు, ఉచిత ఆహారం, ఉచిత వ్యాక్సిన్ మరియు వెంటనే పుట్టిన తేది సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఇందులో డాక్టర్ అరిపుల్లా, కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, హెల్త్ ఎడ్యు కేటర్ మల్లయ్య,సూపర్వైజర్ శశికళ,స్టాఫ్ నర్సు స్వరూప రాణి. ఫార్మసీ ఓబులేసు,ల్యాబ్ టెక్నీషియన్ కుమారి హెల్త్ ఎడ్యుకేట్ ఆఫీసర్ సాయి దివ్య, ఆరోగ్యకార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్కి జెడ్ప్లస్ రక్షణ కల్పించాలి

**రైల్వేకోడూరు అర్బన్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**



పట్టణంలో మంగళవారం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ను చంపేస్తామని అసభ్య పదజాలం వాడుతూ ఆయన క్యాంపు కార్యాలయానికి ఫోన్ చేసి బెదిరించడం విషయంపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ విధంగా ఫోన్ చేసి బెదిరింపులు గురిచేయడం క్షమించరాని నేరంగా పరిగణిస్తూ, ఈ దుశ్చర్యకు పాల్పడిన దుర్మార్గుడికి అలాగే ఈ దుర్మార్గుడి వెనుక ఉన్న సంఘవిద్రోహక వ్యక్తులు ఎవరు ఉన్నారు అనే విషయాలపై త్వరతగతిన విచారణ చేపట్టి కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా పవన్ కళ్యాణ్కి జెడ్ ప్లస్ రక్షణ కల్పించాలని విన్నవించుకుంటున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు నార్జల దాశరథి, యానాదయ్య, ముద్దపోలు రామసుబ్బయ్య, ఉత్తరాది శివకుమార్, అంకి శెట్టి మణి,చెన్నం శెట్టి వెంకటరమణ,మర్రి రెడ్డయ్య, ముత్యాల కిషోర్,మర్రి రెడ్డి ప్రసాద్, దాసరి వీరేంద్ర, పగడాల మణి ప్రసాద్, అంకిపల్లి అఖిల్, యనమల ప్రసాద్,ఆరే సురేష్, గుర్రంకొండ వంశీ, బ్రహ్మయ్య, సుమన్ జనసేన పార్టీ దళిత నాయకులు నగిరిపాటి మహేష్, దేగల మహేశ్వర మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ షాపుకు

## దరఖాస్తు ఆహ్వానం

**చిట్వేలి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కుమ్మరపల్లి గ్రామంలో ఖాళీగా ఉన్న రేషన్ షాపు నెం 31 డీలర్ నియామకానికి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు మండల రెవెన్యూ అధికారి మోహన్ కృష్ణ తెలిపారు. మంగళవారం తాను మాట్లాడుతూ రాజంపేట సబ్ కలెక్టర్ నుంచి అందిన ఉత్తర్వుల ప్రకారం జనరల్ వికలాంగుల కేటగిరి వారు అర్హులన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్హతతో 18 నుంచి 40 లోపు వయసు ఉండాలన్నారు. డిసెంబర్ 15 లోపు దరఖాస్తును మండల రెవిన్యూ కేంద్రంలో సమర్పించాలన్నారు. 22వ తేదీన రాత పరీక్ష ఉంటుందన్నారు. డిసెంబర్ 26,27 తేదీలలో ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మార్వో మోహన్ కృష్ణ తెలియపరిచారు.

## బాలికల జూనియర్ కళాశాలలో సంకల్ప కార్యక్రమం

**మదనపల్లె, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**



ప్రశంసాపత్రాను అందజేస్తున్న దృశ్యం

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపతి బాలక్రిష్ణ మూర్త అధ్యక్షతన మంగళవారం సంకల్ప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 620మంది విద్యార్థినిలకు క్వశ్చన్ బ్యాంకు మెటీరియల్స్ను ప్రతి విద్యార్థికి సరఫరా చేసి ఒకేషనల్ విద్యార్థినికు జనరల్ విద్యార్థినిలకు కేర్ టేకర్స్ చే ప్రతిరోజూ పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధనకు కృషి చేయాన్నారు. ప్రతిరోజూ ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## మౌళిక వసతులు కల్పన కల్పించండి

**మదనపల్లె, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**



వినతిపత్రం అందజేస్తున దృశ్యం

మదనపల్లె రూరల్ కోళ్ళ బైఉ కాలనీలో సిసిరోడ్డు, మంచినీటి సమస్య పరిష్కారం చేయడంలో పాలకులు, అధికారులు విఫలం చెందారని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోపు క్రిష్ణప్ప ఆరోపించారు. ఈ కాలనీవాసుతో కలసి మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఎంపిడిఓకు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. కాలనీల్లో నివసించే ప్రాంతాల్లో సమస్యలు పరిష్కారం చేయడంఓ, మౌళిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేయడం ఎందుకని ప్రశ్నించారు. ఈ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు సంబంధిత అధికారులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సమస్యలను చిత్తశుద్దితో పరిష్కరించుకోవాలి

### తహశీల్దార్ దనాంజనేయులు

**నిమ్మనపల్లె, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**



అధికారులు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని తహశీల్దార్ దనంజనేయులు అన్నారు. నిమ్మనపల్లె మండలం ముష్టూరు పంచాయితీలో మంగళవారం జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సును సర్పంచ్ చెంద్రాయిని అధ్యక్షతన జరిగింది. భూసమస్యలపై 189 ధరఖాస్తులు అందినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలక్రిష్ణారెడ్డి, తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రామ్ప్రసాద్, ఆర్ఐ అనంతలక్ష్మి, సర్వేయర్లు గోపి, మహేష్, ఇంతియాజ్, విఆర్ఓలు పాల్గొనగా ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు సుధాకర్రావు, మాజీ జడ్పిటిసి వెంకటక్రిష్ణ, మాజీ ఎంపిపిలు పారిజాత మల్లికార్జున, మాజీ సర్పంచ్లు రమణ, రఫి, దామోదర్రెడ్డి, టిడిపి మండల నాయకులు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

### తహశీల్దార్ నిర్మలాదేవి

**రామసముద్రం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**



మండలంలో భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ నిర్మలాదేవి పేర్కొన్నారు. మండలంలోని చొక్కాండ్లపల్లెలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రైతులు పలు భూసమస్యలపై 27అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్తో పాటు సర్వేయర్ నాగరాజు, విఆర్ఓలు, నాయకులు పెద్దిరెడ్డి, రెడ్డప్పరెడ్డి, శ్రీరాములరెడ్డి, విశ్వనాథ్రెడ్డి, సోమశేఖర్రెడ్డి, కేశవరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## సిసిరోడ్లును పరిశీలించిన ఎంపిడిఓ

**రామసముద్రం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**



మండలంలోని కాప్పల్లె గ్రామ పంచాయితీ సచివాలయంను స్థానిక ఎంపిడిఓ భానుప్రసాద్ మంగళవారం సందర్శించారు. సచివాయంలోని సిబ్బంది హాజరుపట్టిక నమోదు, రిజిస్టేషన్లను పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. అలాగే సిసిరోడ్డు పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓతో పాటు పంచాయితీ అభివృద్ధి ఛైర్మెన్ తిప్పరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెటింగ్లో సోషల్మీడియాదే హవా

**కురబలకోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**

మార్కెటింగ్లో సోషల్మీడియా ప్రభావం ఎక్కువగా ఉంటోందని దానిద్వారానే వ్యాపారాలు పుంజుకొన్నాయని గెస్టు లెక్చరర్ ఎస్.బి.కలాతాగే అన్నారు. మంగళవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంటు మేనేజ్మెంటు స్టడీస్ విభాగంలో సోషల్మీడియా మార్కెటింగ్పై ఉపన్యాసాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెటింగ్లో సోషల్మీడియా ప్లాట్ఫామ్ల పెరుగుతున్న ప్రాముఖ్యత విజయాన్ని సాధించడానికి వ్యాపారం అభివృద్ది చెందడానికి ప్రభావిత చేస్తున్నాయని తెలిపారు. సోషల్మీడియా మార్కెటింగ్ పద్దతులు పరిశ్రమలు, మరియు వాస్తవ ప్రపంచ అనువర్తనాలపై ఆయన గెస్టు లెక్చరర్ నిర్వహించారు. సోషల్మీడియా మార్కెటింగ్ను ఉపయోగిస్తునపుడు ప్రకటన కాపీలను వినియోగించకుండా వినియోగదారులు కంటెటెన్ను సంస్థలు ఎక్కువగా మొగ్గు చూపుతున్నాయన్నారు. సోషల్మీడియాపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విభాగాదిపతి డాక్టర్ గీతాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.




## మానవ హక్కుల దినోత్సవం

**కడప లీగల్, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్జడ్జి ఎస్.బాబాఫకృద్దీన్ న్యాయ సేవాధన్ కడప నందు మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948 ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మానవ హక్కు సార్వత్రిక ప్రకటన ఆమోదించిన రోజు జ్ఞాపకార్థం సందర్భంగా డిసెంబరు 10వ తేదీన మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా అధికారికంగా 1950 నుంచి ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీమతి ఎం. శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డిఫెన్స్ పి.మనోహర్, న్యాయవాదులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## పశువుల షెడ్లు నాణ్యతగా నిర్మించుకోవాలి



**కురబలకోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**

ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద మంజూర చేసిన పశువుల షెడ్లను నాణ్యతగా నిర్మించుకోవాలని మండల ఎంపిడిఓ గంగయ్య సూచించారు. మంగళవారం మండలంలో నిర్మాణంలో ఉన్న పలు పశువులషెడ్లను ఏపిఓ వెంకటేష్ తో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు పశువుల షెడ్లను నాణ్యతగా నిర్ణయిత సమయంలో నిర్మాణాలు పూర్తి చేస్తే సకాలంలో బిల్లులు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. మండలంలోని కురబలకోట హరిజనవాడ, కురబలకోట కొండతూర్పు, అంగళ్ళు గ్రామాల్లో నిర్మాణాలను వారు పరిశీలించారు. మండలానికి 62 షెడ్లు మంజూరు కాగా ఇప్పటికే 52మంది లబ్దిదారులు నిర్మాణాలు చేపట్టారని ఏపిఓ వెంకటేష్ తెలిపారు.

## నేడు చింతమాకులపల్లె సచివాలయం వద్ద రెవెన్యూ సదస్సు

**కురబలకోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**

కురబలకోట మండలం చింతమాకులపల్లె గ్రామ సచివాలయం వద్ద బుధవారం ఉదయం 10గంటలకు భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలసుబ్రమణ్యం తెలిపారు. ఈ సదస్సు తహశీల్దార్ తపస్వనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని రైతులు భూ సమస్యలపై వినతిపత్రాను సమర్పించవచ్చునని ఆయన తెలిపారు.

## సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సు



**కలికిరి, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాలకు రాలేని బాధలు గుర్తించి వారి వద్దకే అధికారులు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించడమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ధ్యేయమని కలికిరి మండల తహసీల్దార్ మహేశ్వరీభాయ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని తహసీల్దార్ పూజా కార్యక్రమాలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు రెవెన్యూ సదస్సులు ఓ వరం లాంటిదన్నారు. రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడు గ్రామీణ ప్రాంతాల్లో ఎవరూ రెవెన్యూ సమస్యలపై ఇబ్బందులు పడకూడదని గత ప్రభుత్వంలో రైతులు ప్రజలు రెవెన్యూ సమస్యలపై అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. వాటిని పరిష్కరించే దిశగా సీఎం గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల వద్దకే అధికార యంత్రాంగం వెళ్లి సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో 54 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అధిక సంఖ్యలో మహిళలు, ప్రజలు హాజరు కావడంతో రెవెన్యూ సదస్సు విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి కలికిరి మండలం నోడల్ ఆఫీసర్ జయప్రకాష్, రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, తెదేపా సీనియర్ నాయకులు ఎం.ఆనందరెడ్డి, టీడీపీ నాయకులు వాసనూరి చిన్నరెడ్డయ్య, వెంకటపతి, శంకరయ్య, శ్రీనివాసులు, సుధాకర్, ఎ.వెంకటరమణ, డీటీ నవీన్, వెలుగు ఏపీఎం దేవసేన. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారిణి భువనేశ్వరి, సర్వేయర్ రెడ్డప్ప, వీఆర్వోలు సురేష్కుమార్రెడ్డి, నరేష్కుమార్, శిల్పా కుమారి, గౌరి, ఆదిలక్ష్మి, సచివాలయ సిబ్బంది, హెడ్కానిస్టేబుల్ మనోహర్, కానిస్టేబుల్ రాజేష్రెడ్డి, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఐఏఎల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**కడప లీగల్, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

దేశానికి స్వాతంత్ర్యం రాక మునుపు కానీ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కానీ సామాజిక మార్పులలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తూ మెరుగైన సమాజం కోసం సోషల్ ఇంజినీర్లుగా పేరు తెచ్చుకున్నారని రాయచోటి 5వ అదనపు జిల్లా జడ్జీ కృష్ణన్ కుట్టి అన్నారు. భారత న్యాయ వాదుల సంఘం కడప అన్నమయ్య జిల్లాల కమిటీ న్యాయవాదుల నేతృత్వంలో మంగళవారం భోజన విరామ సమయంలో రాయచోటి 5వ అదనపు జిల్లా జడ్జీ కృష్ణన్ కుట్టి ఐఏఎల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయవాదులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డయ్య, సహాయ కార్యదర్శి నాగముని, ఏపీపీ జగన్మోహన్రెడ్డి, సీనియర్ న్యాయవాదులు ధనుంజయ్కుమార్, ఆనంద్కుమార్, రామాంజనేయులు, శిరభద్రయ్య, నాగమల్లురెడ్డి, బాషా, టీవీ రమణ, కిజర్ అలీ, ఆదిరెడ్డి నాయక్, కె.వరలక్ష్మి, ఉత్తేజ్కుమార్, రవిశంకర్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**చిట్వేలి,డిసెంబర్ 10, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ను చిట్వేలి లోని భవిత కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు, ఈశ్వరయ్య, సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఎంఈఓలు మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తల్లిదండ్రులు పిల్లల ప్రగతికి ఉపయోగించి వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కామాటం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దివ్యాంగుల విద్యార్థులకు సేవ చేయడం అంటే సాక్షాత్తు భగవంతునికి సేవ చేసినట్లేనని,ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. భవిత కేంద్ర ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య,శిరీష లు మాట్లాడుతూ పిల్లలు ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక చేయూతను అందిపుచ్చుకుని ప్రగతిని సాధించాలాన్నారు.మేనరిక వివాహాలకు స్వస్తి చెప్పాలన్నారు. దివ్యాంగుల విద్యార్థులకు రావలసిన ట్రావెలర్ అలవెన్స్,పింఛన్లు సకాలంలో పొందాలన్నారు. దివ్యాంగుల పట్ల సమాజం చిన్నచూపు చూడడం తగదని వారు సూచించారు. పిల్లలకు ప్రత్యేక బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ కుమారి, సి ఆర్ పి లు చంద్ర శేఖర్, రాజేష్, విజయలక్ష్మి,గంగాదేవి, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు



## పాస్పోర్టు పోయినది

అందె నాగార్జున తండ్రి ఎ. చిన్నయ్య ఇంటి అడ్రస్: గాదెల తల్లెంవారిపాలెం(పోస్ట్) ఓబులవారిపల్లి ( మం)అన్నమయ్య జిల్లా ఏ.పీ., మా ఇంటి నుండి ఓబులవారిపల్లి (మం) కేంద్రం జిరాక్స్ కొరకు వెళుతుండగా నా పాస్పోర్ట్ పోయినది నెం: U0204841 దొరికిన వారు పై అడ్రస్కు తెలియజేయగలరు.

## కూటమి ప్రభుత్వం అన్నిటిలోనూ విఫలం




**కడప కార్పొరేషన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**
కూటమి ప్రభుత్వం కేవలం గొప్పలు చెప్పుకోడానికే రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. మంగళవారం కడపలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు, మెగా పేరెంట్స్ మీటింగ్ పేరుతో సీఎం చంద్రబాబు ప్రజలను మభ్య పెడుతున్నారని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా 7 నెలల నుండి కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు. ఒక్క పథకం అయినా అమలు చేశారా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో పాస్ బుక్‌పై జగన్ ఫోటో ఉందని రాద్ధాంతం చేసి తద్వారా రాజకీయ లబ్ది పొందారన్నారు. జిల్లాలో అభివృద్ధి పై ఇంచార్జీ మంత్రి సవిత వ్యాఖ్యలు చూస్తే.. చర్చ కు సిద్ధం అని సవాల్ వేయడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పోలీస్ సునీల్ కుమార్, నాయకులు అలీ అక్బర్, శ్రీరంజన్ రెడ్డి, షఫీ పాల్గొన్నారు.

## రైల్వేకోడూరు వాసుకి నేషనల్ అచీవర్ అవార్డు

**రైల్వే కోడూరు అర్బన్, డిసెంబర్ 10, ప్రభాత వార్త:**
ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో లో జరిగిన ఇంటర్నేషనల్ 67 వ హ్యూమన్ రైట్స్ డే డిసెంబర్ 10వ తేదీన నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ లో అవార్డు ప్రోగ్రాం లో అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు గ్రామ నివాసి అయిన వాసు కు ప్రపంచ మానవ హక్కుల మండలి ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్ సంస్థ స్థాపకులు నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం ఆర్ అన్నారి చేతుల మీదుగా నేషనల్ అచీవర్ అవార్డు అందుకున్నారు అలాగే గోల్డ్ మెడల్ కూడా సాధించారు. ఈ అవార్డు సాధించడం పట్ల తనకు మరింత బాధ్యత పెరిగిందని వాసు తెలిపారు.

## రైతుల సహాయార్థం పొలం పిలుస్తోంది




**పీలేరు డిసెంబర్ 10 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోడానికే పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టిందని పీలేరు వ్యవసాయ శాఖ సహాయ విస్తరణాధికారి (ఏడిఏ) వైవి రమణ రావు, కెవికె శాస్త్రవేత్త సోమశేఖర్ తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, ఉద్యాన శాఖ, శాస్త్రవేత్తల బృందం మంగళవారం పీలేరు మండలం, గూడరేవు పల్లి పంచాయతీ, మర్రిమాకులపల్లి తండాలో పర్యటించింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం క్రింద అన్నమయ్య జిల్లాలో మామిడి పంటల బీమా నమోదు ప్రక్రియ జరుగుతోందని అన్నారు. అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో కాలానుగుణంగా వాతావరణం లో వచ్చే ప్రతికూల మార్పులతో పంట నష్టం వలన కలిగే ఆర్థిక నష్టాల నుండి రబీలో రైతులను ఆదుకునే ప్రక్రియ చేపట్టిందన్నారు. ఈ బీమా సౌకర్యాన్ని పొందడానికి రైతులు తమ దగ్గరలోని బ్యాంకు, కామన్ సర్వీస్ సెంటర్ (మీ సేవ), బీమా కంపెనీలు నియమించిన మధ్యవర్తులు, లేదా రైతులే నేరుగా తమ మొబైల్ ఫోన్ ద్వారా పి.ఎం.ఎఫ్.బి.వై పోర్టల్ లోనూ బీమా నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ఈనెల 15వ తేదీ లోగా పంట బీమా చేయించుకోవాలని, ఇది 2024 డిసెంబర్ 15 నుండి 2025 మే 31 మధ్యకాలం వరకు వర్తిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రమణ రావు, కెవికె శాస్త్రవేత్త సోమశేఖర్, ఉద్యాన శాఖ అధికారి సుకుమార్ రెడ్డి, ఏవో రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలు చేపడితేనే మంచి దిగుబడి



**లక్కిరెడ్డిపల్లి : డిసెంబర్ 10 ప్రభాతవార్త**
మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు పేర్కొన్నారు. మండల పరిధిలోని కుర్నూతుల పందిళ్ళపల్లి గ్రామాలలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని పరిచయం చేయడం, క్షేత్ర సమస్యలకు తక్షణ పరిష్కారం సూచించడం , తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే మార్గాలను వివరించారు. మామిడిలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు చీడపీడల నివారణ ఉపాయాలు, మామిడిలో 2024.25 నందు వాతావరణ పంట భీమా సౌకర్యం ప్రభుత్వం రైతులకు కల్పించింది కాబట్టి మామిడి సాగు చేసే రైతులు ఎకరాకు 2250 రూపాయలు ప్రీమియం ను చెల్లిస్తే 45000 రూపాయలు పంట బీమా వర్తిస్తుందని అయితే డిసెంబర్ 15 వ తేదీలోపు చెల్లించాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో ఘనజీవామృతం, కషాయాల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏ.డి. జయరాణి, వ్యవసాయ అధికారి రమేష్‌బాబురావు, హెచ్.ఓ నాగమణి, డి.ఆర్.సి.సుచిత్ర, ఏ.ఈ.ఓలు కెరోలిన్, చాన్‌బాషా పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు

**సిద్ధవటం డిసెంబర్10 ప్రభాతవార్త:**
మండలంలోని మాచుపల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం రెవెన్యూ సరస్సు, ప్రజా సమస్యల వేదిక జరిగింది. రైతులు సమస్యలకు పరిష్కారం కోసం అధిక సంఖ్యలో ఫిర్యాదులు చేశారు .సర్వేనెంబర్ 100/2, కృష్ణమ్మ అనే మహిళ రైతు సాగు చేసుకుంటున్న డీకేటి పట్టా భూమి,1,50,సెంట్లు భూమి కలదని,26 సెంట్లు స్థలాన్ని కొంతమంది అన్యకాంతం చేశారని,100/1, సర్వే నెంబర్ ప్రభుత్వ స్థలంలో 59 సెంట్లు అన్యకాంతం, చేశారని, సర్వే నెంబర్101, సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆట స్థలం కొరకు 40 సెంట్లు కేటాయించాలని అర్జీలు అందజేశారు. డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని రైతులు నుండి భూ సమస్యల పరిష్కారం కోసం 37 అర్జీలు వచ్చాయని పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ తాసిల్దార్ మాధవి లత, రెవిన్యూ ఇన్స్పెక్టర్,ప్రసాద్, సర్వేయర్,సుదర్శన్, వీఆర్వో గౌస్ బాషా, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



**వాల్మీకిపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త:**
రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు స్థానిక తహశీల్దార్ పామిలేటి అన్నారు. మంగళవారం మండలంలోని కురపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పామిలేటి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు, రైతుల సమస్యలను తెలుసుకొని, వారి వద్ద నుంచి అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూ చట్టాలను పటిష్టంగా అమలు చేస్తోందని, ఎవరైనా భూములను ఆక్రమించినా, నిజమైన రైతులను బెదిరించే ప్రయత్నాలు చేసినా బాధితులు అధికారులను ఆశ్రయిస్తే అక్రమార్కులపై కేసులు నమోదు చేయడంతో పాటు ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ స్వరూప్, రీసర్వే డిటి వెంకట్, ఆర్ఐ సుగుణ, సర్వేయర్ పూర్ణచంద్ర, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో 35 అర్జీలు




**పుల్లంపేట: డిసెంబర్ 10( ప్రభాతవార్త)**
పుల్లంపేట మండలం పుత్తనవారిపల్లె గ్రామంలో బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సులో మొత్తం35అర్జీలు వచ్చినట్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్ గొల్ల సుశీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సదస్సు డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్నా రెడ్డి మండల ప్రత్యేక అధికారి కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ పాసన్నా రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలను ఈ సభ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. భూమి కలిగిన ప్రతి రైతు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సదస్సులో వచ్చినఅర్జీలలో 8 రెవెన్యూ కు సంబంధించి ,9సివిల్ సప్లైకి సంబంధించి 5 హౌసింగ్ సంబంధించి" 13 పెన్షన్లకు సంబంధించి అర్జీలు వచ్చాయని రెవెన్యూ ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంటలబీమా పథకంపై రైతులకు అవగాహన



**గాలివీడు, డిసెంబర్ 10(ప్రభాతవార్త):**
మండలంలోని పూలికుంట, చీమలచెరువుపల్లి గ్రామాల్లో స్థానిక రైతు సేవా కేంద్రాల వద్ద రైతుల పొలాలకు క్షేత్రసందర్శనతో పాటు రైతుల పొలాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారిణి గౌతమి నిర్వహించారు. స్థానిక రైతులతో కలిసి పొలాలను పరిశీలించిన అనంతరం గ్రామంలోని ప్రజలతో స్థానిక రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులు పంటలు వేసుకుని మొదలు పంట నూర్పిడిలు చేసేంత వరకు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తీసుకొని అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులపై దృష్టి సారించాలని తద్వారా వేసిన పంటలలో పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడి సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. పంటలకు బీమా చేయించుకోవడం వలన తుపాన్లు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ఏఓ గౌతమి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మణి, వ్యవసాయ సహాయకులు బేబిప్రియాంక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన కార్యాలయాలను కడప లోనే ఉంచాలి

**మైదుకూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కడప జిల్లాను ప్రత్యేకంగా చూస్తూ జిల్లాలో ఉన్న వివిధ శాఖల ప్రధాన కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలించడం, నూతన శాఖల ప్రధాన ఆఫీసులు కడపలో ఏర్పాటు చేయకపోవడం దారుణమని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఆవుల వెంకట రమణ ఉన్నారు. కడప జిల్లాకు వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలుకు నిరసనగా మంగళవారం రైతు సేవా సమితి మైదుకూరు పట్టణ సమితి ఆధ్వర్యంలో కడప రోడ్డు అంబేద్కర్ సర్కిల్లో నిరసన తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ రాయలసీమకు ప్రధాన సెంటర్‌లో ఉన్నటువంటి పట్టణం కడపలో గంజాయి ,డ్రగ్స్ కేసుల ప్రత్యేక విచారణ కోర్టు ఏర్పాటు చేయకుండ తిరుపతిలో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయకపోవడం, కడపలో ఉక్కు పరిశ్రమ,ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని విజయవాడకు తరలించే ప్రయత్నం చేయడం వంటి అంశాలు జిల్లా వ్యతిరేకంగా తీసుకున్న చర్యలు ఈ అంశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రామ్మోహన్, శ్రీనివాసులు,సభ్యులు పిండి మిషన్ సుబ్బరాయుడు, శామీర్‌భాష, ఖలీల్, రామాంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**సుండుపల్లె,డిసెంబర్10 ప్రభాతవార్త:**



మండల వై ఎస్ ఆర్ సి పి నాయకుడు ఎర్రపురెడ్డి ఆరంరెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకర్తం తిరుపతి అరవింద హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి మండలంలోని పలు గ్రామాల నుంచి 122 మంది ఓపీలు చూడగా కంటి ఆపరేషన్‌కు ఎంపికైన వారు 23 మంది వీరిని సుండుపల్లెలో వెలిసిన ఆరమ్మ గుడి దగ్గర నుండి తిరుపతికి శ్రీ హరివిందా హాస్పిటల్ వారి ఉచితముగా బస్సులో పిలుచుకొని వెళ్లారు. ఈ సందర్భంగా ఎరపరెడ్డి ఆరంరెడ్డి మాట్లాడుతూ సుండుపల్లి మండలంలో ఈ ఉచిత వైద్య శిబిరం ఇది మూడోసారి కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేసే దానికి మేము ముందు ఉంటామని ఎరపరెడ్డి ఆరం రెడ్డి తెలియజేసారు. డాక్టర్ ప్రత్యూష, మేఘన , డాక్టర్ శ్రియ అదేవిధంగా ఆర్గనైజేషన్ గౌరీ శంకర్, నర్సులు పాల్గొన్నారు.

## కేశాపురం గ్రామంలో పోలం పిలుస్తుంది



**చిన్నమండెం డిసెంబర్ 10 ప్రభాతవార్త :**
కేశాపురం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి చంద్రా నాయక్ మాట్లాడుతూ రైతులు అందరూ పంటల భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. టమోటా, మామిడి మరియు వేరుశనగ పంటలకు డిసెంబర్ 15 వ తేదీ లోపల వరి కి 31వ తేదీలోగా ప్రీమియం చెలించాలని చెప్పారు టమోటా కి ఎకరానికి 1600,మామిడి కి ఎకరానికి 2250,వేరుశనగ కి 96, మరియు వరి కి 196 రూపాయలు. రబీ సీజను లో సాగు చేసినటువంటి పంటలను రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపార, ఈ కార్యక్రమంలో DPM ప్రవీణ్ మండల వ్యవసాయ అధికారి గీత, ప్రకృతి వ్యవసాయ మండల కో ఆర్డినేట్ చందు రెడ్డి రైతు సేవ కేంద్రం సిబ్బంది రీ. పావని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధి పలాలు అందరికీ అందజేయండి

**వీరబల్లి, డిసెంబర్ 10, ప్రభాత వార్త:**
మండలంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులలో జనాభా ప్రాతిపదికన బిసి, ఎస్సి, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు అవకాశం కల్పించి వారి అభ్యున్నతికి పాటుపడాలని మండల బీసీ సెల్ అధ్యక్షులు జయరామయ్య, సాంబయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకట్, వెంకటసుబ్బయ్యలు సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కు వినిత పత్రం సమర్పించారు. ఈ వినతి పత్రంలో వారు మండలంలో అధిక శాతంలో బీసీలు, ఎస్సీలు, ముస్లిం మైనారిటీలు, ఎస్టీలు ఉన్నప్పటికీ పనులు మాత్రం అగ్ర కులాల వారికే ఇవ్వడం దారుణమన్నారు. అలాగే తాము కలెక్టర్‌కు ఇచ్చిన కాపీలను సంబంధిత అధికారులకి, రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీలు ఎస్టీలు బీసీలు ముస్లిం మైనారిటీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హామీల అమలుపై అసత్యాలు వల్లెవేసిన ఇన్చార్జి మంత్రి సవిత

**ప్రొద్దుటూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసినట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ అసత్యాలు వల్లె వేయడం హాస్యాస్పదంగా ఉందని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గం తాను నివాసం ఉండే దొరసానిపల్లె గ్రామంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత రెవిన్యూ సదస్సులో పాల్గొనడంపై సంతోషం వ్యక్తం చేశారు. అయితే ఈ సభలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గొప్పలు జగన్‌పై దూషణలు తప్ప రెవెన్యూ సమస్యలపై తక్కువగా మాట్లాడడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలు అన్నారు సామాజిక ఫించన్ల పెంపు తప్పా మేనిఫెస్టోలోని ఏ ఒక్క పథకాల అమలు జరగడం లేదన్నారు. గతంలో ప్రధాని మోదీ చెప్పిన విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ప్రాజెక్టును ఏటీఎంల వాడుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా రీసర్వేలు చేయడంతో పాటు ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా చేస్తున్న రెవిన్యూ సదస్సులను అసలు ప్రచారమే లేకుండా చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, మన్నె సత్యం, సుబ్బారెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పాతకోట మునివంశీధర్ రెడ్డి,

## పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



**పీలేరు డిసెంబర్ 10 ప్రభాతవార్త :**
భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతున్నదని రాయచోటి ఆర్డిఓ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని తలపులలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆర్డీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భూ సమస్యలతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా ఆయా గ్రామాలలోని రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నామన్నారు. రైతుల నుంచి వచ్చిన అర్జీలు క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఒకరి భూములు మరొకరి పేరుతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం ము టేషన్లు పెండింగ్లో ఉండటం, తదితర సమస్యలపై ఎక్కువగా అర్జీలు ఇస్తున్నారు అన్నారు. వీటి పరిష్కారానికి సత్వరం కృషి చేస్తామన్నారు. ఈ సదస్సులో రైతుల నుంచి 129 అర్జీలు వచ్చాయన్నారు, వాటిలో 109 రెవెన్యూ సమస్యలపై 20 అర్జీలు ఇతర సమస్యలపై అర్జీలు వచ్చినట్లు తహసిల్దార్ భీమేశ్వరరావు వివరించారు ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి భరతకుమార్‌రెడ్డి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రమ వీఆర్వోలు, అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సహాయ నిరాకరణ

**పీలేరు ,డిసెంబర్ 10 ప్రభాతవార్త:**
స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న వీఆర్ఏలు మూకుమ్మడిగా సహాయ నిరాకరణకు దిగారు. ఈ మేరకు తాము కార్యాలయంలో పనులు చేయమని డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయంలో ఒక అటెండర్ ఒక వాచ్ మెన్ విధులు నిర్వహిస్తుంటారన్నారు వీరు చేయాల్సిన పనులను వీఆర్ఏలు అయినా తమ వద్ద పనులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఇది ఏ మాత్రం సమంజసం కాదని వారు ఆపోయారు. వాచ్ మెన్, అటెండర్ లుగా పని చేసే వ్యక్తులు ప్రైవేటు వ్యక్తులుగా ఉన్నారని, వీరు విధులు నిర్వహించే సమయంలో వీఆర్ఎల్ కూడా వారితో ఉండాల్సి వస్తుందన్నారు ఈ సమయంలో కార్యాలయంలో ఏదైనా జరగరానివి జరిగితే తమపై నిందలు వస్తుందని తాము అటెండర్, వాచ్మెన్ పనులు చేయబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం అధ్యక్షులు రత్నయ్య, వీఆర్ఏలు పాల్గొన్నారు.



## బాలిక సజీవ దహనంపై న్యాయ విచారణ




**కడప కలెక్టరేట్ డిసెంబర్ 10 ప్రభాతవార్త**
నంద్యాల జిల్లా నందికొట్కూరులో లహరిను రాఘవేంద్ర పెట్రోల్ పోసి సజీవ దహనం చేయడం అత్యంత పాశవికమనీ, ఈ అమానుషంపై న్యాయ విచారణకు ప్రభుత్వం ఆదేశించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పఠాన్ మహమ్మద్ అలీఖాన్, కడప నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీ. కె. అఫ్జల్‌అలీఖాన్ డిమాండ్ చేశారు. కడపలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇలాంటి అమానుషమైన ఘటనలు పునరావతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, హోం మంత్రి అనితకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయన్న వ్యవహారంతో రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి దిగజారింది అనడానికి నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు శ్యామలమ్మ సంజయ్ కాంత నగరాన్ని హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## అదాని కంపెనీలపై పక్షపాతం విడనాడాలి

**పెనగలూరు, డిసెంబర్ 10, తర్వాత వార్త:**




అదాని కంపెనీలపై నరేంద్ర మోడీ ఆశ్రిత పక్షపాతం విడనాడి ప్రజలకు మంచి చేయాలని మండల సిపిఐ నాయకులు గానుగపెంట ఆది నారాయణ అన్నారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆయన డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వైఫల్యంపై రాష్ట్ర పిలుపుమేరకు తాసిల్దార్‌కు వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ వైఫల్యాలను వ్యతిరేకిస్తూ అదానీ గ్రూపు కంపెనీల అవినీతి, తప్పిదాలు, ఆశ్రిత పక్షపాత ధోరణిని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలని, అందుకోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) ఏర్పాటు చేయాలని అన్నారు, ఆంధ్రప్రదేశ్లో అదానీ అవినీతి కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని, గత ప్రభుత్వ హయాంలో అదానీతో చేసుకున్న అన్ని ఒప్పందాలు రద్దుచేయాలని, కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అదానీని తక్షణమే అరెస్టు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు రేవూరి శంకరయ్య. ఓబులేసు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో 64 అర్జీలు

**చిన్నమండెం డిసెంబర్ 10 ప్రభాతవార్త:**



భూసమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మంగళవారం పడమటి కోన సచివాలయంలో జరిగిన సదస్సులో 64 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలపై 59, పింఛన్లు 4, హౌసింగ్1 దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరకాస్తులను పరిశీలించి అర్హత కలిగిన వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చంద్రానాయక్ విఆర్ఓ గంగాధర్, సర్వేయర్ శ్యామల సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## మండల స్థాయి అధికారులకు శిక్షణా తరగతులు

**అట్లూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :**
మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులకు, అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి ఈ నెల 12 నుండి 13 తేదీ వరకు అనగా రెండు రోజులపాటు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాస్కర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో భాస్కర్ బాబు మాట్లాడుతూ ఈనెల 12,13 తేదీల్లో రెండు రోజులు పాటు స్థానీకరణ మరియు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల స్థాయి అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు హాజరు కావలసిందిగా ఎంపీడీవో భాస్కర్‌బాబు కోరారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**అట్లూరు, డిసెంబర్ 10, ప్రభాత వార్త :**
భూ సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూమికి సంబంధించిన సమస్యలను రైతులు పరిష్కరించుకోవాలని అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోవిల్ల. నందగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 6 నుంచి రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల వివాదాల పరిష్కారమే అజెండాగా రెవెన్యూ సదస్సులు నిర్వహణకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని ఆయన పేర్కొన్నారు. సదస్సుల్లో వచ్చే అర్జీలను 45 రోజుల్లో పరిష్కరించాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన భూముల రీ సర్వేలోని పొరపాట్లను రైతులు ఈ సదస్సులు ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. అధికారులు సైతం రైతుల భూ సమస్యలను గుర్తించి సమన్వయంతో వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## నేడే నీటి సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్

**సుండుపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**
ఎన్నికల సిబ్బందికి ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎగ్జికూటివ్ ఇంజనీరింగ్ నాగేంద్ర నాయక్ మాట్లాడుతు మండలంలో ఉన్నటువంటి గూనేటివాగు, ఊటచెరువు, నారాయణరెడ్డి చెరువు, కృష్ణారెడ్డిచెరువు,పింఛ ప్రాజెక్టలకు ఎన్నికలుకు నోటిఫికేషన్ ఈరోజు 11.12.2024న నోటిఫికేషన్ విడుదల చేయబడుతుందని నాగేంద్ర నాయక్ తెలియజేసారు. ఈ ఎన్నికలు సజావుగా జరగడానికి ఆయకట్టు దారులు అందరు కూడా సహకరించాలని నాగేంద్ర నాయక్ తెలియజేసారు.

## మడితాడులో రెవిన్యూ సదస్సు

**సుండుపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**



మండలంలోని మడితాడు గ్రామ సచివాలయం నందు గ్రామ రెవెన్యూ సదస్సు మండల ప్రత్యేక అధికారి జయరాముడు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులపై ప్రజలందరు అవగాహనా పెంచుకోవాలన్నారు. తహసీల్దార్ దైవాధీనం మాట్లాడుతు ప్రజలకు ఉన్నటువంటి సమస్యలను అర్జీ మూలకంగా తెలియచేయాలన్నారు. అర్జీలు పరిష్కరించే దిసేగా చర్యలు తీసుకొంటాము అని ఆయన తెలియజేసారు. గ్రామసభకు 54 అర్జీలు వచ్చాయని విఆర్ఓ నరసింహులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జయరాముడు, తహసీల్దార్ దైవాధీనం, డీప్యూటీ తహసీల్దార్ రెడ్డెన్న, మండల టిడిపి నాయకుడు శివారెడ్డి, మడితాటి బాషా, విఆర్ఓ నరసింహులు ప్రజలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**వీరబల్లి, డిసెంబర్ 10, ప్రభాత వార్త :**
భూ సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూమికి సంబంధించిన సమస్యలను రైతులు పరిష్కరించుకోవాలని వీరబల్లి మండలం తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 6 నుంచి రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. సదస్సుల్లో వచ్చే అర్జీలను 45 రోజుల్లో పరిష్కరించాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందని పేర్కొన్నారు. కావున ఇక జరగబోయే కార్యక్రమాల్లో కూడా ప్రజలు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రజలను కోరారు.

# పట్టించుకోని రవాణా అధికారులు

**పుల్లంపేట: డిసెంబర్ 8 ( ప్రభాతవార్త)**

పుల్లంపేట మండలంలో నాలుగు చక్రాల వాహనాలకు తెల్ల నెంబర్ ప్లేట్ పెట్టుకొని బాడుగులకు తోలుతూ పసుపు పచ్చ నెంబర్ ప్లేట్ వాహన యజమానులను ఇబ్బందులు పాలు చేస్తున్నారు. ఖరీదైన సొంతంగా కార్లుకొనుక్కొని ఖరీదైన మనుషుల వలె వ్యవహరిస్తూ టి అంగళ్ళ దగ్గరఇతర షాపుల్లో కూర్చొని వచ్చే బాడుగలు పచ్చబోర్డు వాహనదారుల వరకు పోకుండా మధ్యలోనే అ తన్నుకు పోతున్నారు. దీంతో పచ్చ బోర్డు వాహనాల యజమానులు నష్టపోవడమే కాకుండా ఇటు ప్రభుత్వ ఖజానా కూడా భారీగా గండిబడుతోంది. పచ్చ బోర్డు పబ్లిక్ పర్మిట్ల గలిగిన వాహనాలకు టాక్స్ ఎక్కువగా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. వాటికి కొన్ని నియమ నిబంధన లు ఉంటాయి. తెల్లబోర్డు వాహనాల వలె ఏ రాష్ట్రంలోనైనా యదేచ్ఛగా తిరగకూడదు. ఆ రాష్ట్ర అనుమతి లేనిదే టాక్స్ చెల్లించనిదే ఆ రాష్ట్రంలో అనుమతి ఉండదు, అంతేకాకుండా పచ్చబోర్డు ఉన్న వాహనం బాడుగ బండి అనేది అందరికీ తెలిసిన విషయమే. పచ్చ బోర్డు వాహనం ఉంటే గౌరవానికి కూడా లోటు, బాడుగలకు తోలుకునే వాళ్ళు అని కూడా అంటారు .అలా కాకుండా తెల్లబోర్డు వాహనం అయితే సొంతంగా బండి మెయిన్టైన్ చేస్తున్నాడని సమాజంలో పరపతి ఉంటుంది. దొంగ చాటుగా బాడుగలుకు తిప్పే విషయం అందరికీ తెలియదు కదా. దాంతో సంఘంలో పెద్దమనిషిగా చలామణి అవడం కోసం తెల్ల బోర్డు కలిగిన ఇన్నోవాలు వంటి రకం కార్లను కూడా ఈ విధంగా ఉపయోగించుకుంటున్నారు. పుల్లంపేట మండలంలో వారు ముఖ్యంగా లోకల్ బాడుగల కంటే చెన్నై బాడుగుల పైనే ఎక్కువగా మక్కువ చూపిస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో ముందుగానే కువైట్ నుంచి వచ్చే వాళ్లను కనుక్కొని కువైట్లోనే బాడుగుల ఫిక్స్ చేసుకొని వాళ్లను తీసుకురావడానికి చెన్నై ఎయిర్పోర్ట్ కు వెళతారు. అక్కడ కారులో వాడుకు తీసుకున్నవారు వచ్చిన తర్వాత ఇంకా కొంత స్థలం ఉంటే అదనంగా కువైట్ నుంచి వచ్చిన వారిని కూడా ఎంతో కొంత బాడుగలు ఒప్పుకొని ఎల్లో బోర్డు వాహనాల వరకు ఈ వాడుకలోరాకుండా చేయడంలో సిద్ధహస్తులవుతున్నారు. ఈ విధంగా తెల్ల నెంబర్ ప్లేట్ కలిగిన వాహనాలను పెట్టుకొని చాలామంది వ్యాపారాలు చేసుకుంటున్న సంబంధిత రవాణా శాఖ అధికారులు మాత్రం ఎక్కడ దాడులు నిర్వహించిన దాఖలాలు లేవనేదే చెప్పవచ్చు. గతంలో 2000 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం తెల్ల నెంబర్ ప్లేట్ కలిగిన వాహనాలపై పూర్తిస్థాయిలో దాడులు నిర్వహించి ప్రతి వాహనాలను గుర్తించి వాటిని ఎల్లో బోర్డు వాహనాలుగా మార్చడంలో పూర్తిగా సఫలీకృతులయ్యారు. దాంతో సొంతానికి వాహనాలను వాడుకునే యజమానులకు మాత్రమే తెల్ల బోర్డు వాహనాలు ఉండేవి. ఇంతే కాకుండా ఈ తెల్ల బోర్డు ఉన్న వాహనాలను ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా అధికారులకు అద్దెకిస్తున్నారు. ప్రభుత్వం కూడా ఆ కార్లకు అద్దె చెల్లిస్తుంది అది తెల్ల బోర్డ్ వాహనమా పసుపు బోర్డు వాహనమా అనే విషయాన్ని ఉన్నతాధికారులు గుర్తిస్తున్నారో లేదో తెలియదు కానీ వాహనాలు వాడుకునే ప్రతి ప్రభుత్వ ఉన్నతాధికారికి తెల్లబోర్డు వాహనవే వాడటం మనం ప్రత్యక్షంగా చూస్తుంటాము. ఎవరో కొంతమందికి అధికారులుమాత్రమే పసుపుపచ్చ బోర్డుకలిగిన వాహనాలును వాడుకుంటున్నారు. ఈ విషయంలో కూడా ఇటు ఉన్నతాధికా రులు, అటు రవాణాశాఖ అధికారులు ప్రభుత్వం నుంచి అద్దె తీసుకొని ఏ వాహనాలను అధికారులు వాడుతున్నారు అనే విషయంపై క్షుణ్ణంగా పరిశీలన జరిపితే అసలు విషయాలు వెలుగులోకివచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు ప్రజలు పేర్కొంటున్నారు. ఈ విధంగా తెలుపు రంగు బోర్డు కలిగిన వాహనాలను వాణిజ్య అవసరాలకు ఉపయోగించుకుంటూ ఉండడంవల్ల వాణిజ్య వాహనాలు నడుపుతున్న వారి జీవనోపాధిని కూడా ప్రభావితం చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. చట్టబద్ధంగా నమోదైన పసుపు బోర్డు వాహనాలు యజమానులు అన్యాయమై ఈ పోటీల కారణంగా వ్యాపార అవకాశాలను కోల్పోతున్నారు. బాడుగుల కు తిప్పుతున్నతెల్ల బోర్డు కలిగిన నాలుగు చక్రాల వాహనాల నఅన్నింటిని కూడా పసుపు బోర్డుగా మార్చేటట్లు సంబంధితధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ,విరివిగాదాడులు నిర్వహించాలని ,ప్రభుత్వానికి ఆదాయం పెరిగే విధంగా తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం రవాణా శాఖ అధికారులపై ఎంతైనా ఉంది.

# మహిళల హక్కులు మానవ హక్కులే

**ప్రొద్దుటూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త**



మానవ హక్కుల దినం సందర్భంగా మహిళా సంఘాల ఐక్యవేదిక ప్రజాసంఘాల ఐక్యవేదిక మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా మంగళవారం మైదుకూరు రోడ్లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైరెడ్డి నగర్ లో ప్రేమించలేదని అమ్మాయిపై పెట్రోల్ పోసి తగలబెట్టిన సంఘటన పులివెందులలో వేములలో అమ్మాయిపై కత్తితో దాడి ఇలా నిత్యం ఏవో ఒక సంఘటనలు జరుగుతూనే ఉన్నాయని, మహిళలు హింసకు గురవుతూనే ఉన్నారు కానీ ప్రభుత్వాలు మాత్రం నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హింసకు గల కారణాలను సమీక్షించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నార న్నారు మహిళలపై హింసను ప్రేరేపిస్తున్న మద్యం పోర్న్ వీడియోలు డ్రగ్స్ లను నిషేధించకుండా కంటి తుడుపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. పోలీస్ స్టేషన్లో మహిళలు ఫిర్యాదులకు వెళితే కనీసం వాళ్ళ ఫిర్యాదు స్వీకరించడం లేదని స్వీకరించడానికి రాజకీయ పలుకుబడి గాని ప్రజా సంఘాలు గాని రావాలన్నారు. పోలీస్ స్టేషన్లో మహిళలకు రక్షణ లేదని మహిళా కానిస్టేబుల్ మీద కూడా హింస జరుగుతుందని అన్నారు. చట్టాన్ని సక్రమంగా అమలు చేయడంలో లొసుగులు ఉన్నాయన్నారు. బాధితుల పక్షాన కాకుండా నేరం చేసిన వాళ్ల పక్షాననే పోలీసులు రాజకీయ నాయకులు ఉంటున్నారన్నారు. మహిళలకు కనీసం జీవించే హక్కు కూడా లేకుండా పోతుందన్నారు. ఈ పరిస్థితి మారాలంటే జనాభాల సగభాగం అయిన మహిళలు ఓట్లు వేసి గెలిపించుకున్న ప్రభుత్వాలు స్పందించాలని, రక్షణ చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాల ఐక్యవేదిక ప్రజల ప్రజా సంఘాలు కలిసి నిరసన తెలియజేశాయి ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ వైస్ ప్రెసిడెంట్ ఉషారాణి జె వి వి సమతా మహిళా విభాగం నుండి సునీత రాయలసీమ విద్యార్థి శక్తి నుండి హరిత విరసం నుండి వరలక్ష్మి రాయలసీమ మహిళా శక్తి నుండి లక్ష్మీదేవి ఎంపీ జై నుండి సలీం జమాతే ఇస్లాం నుండి షఫీ ఉల్లా జమాతే ఇస్లాం మహిళా విభాగం నుండి రెహనా జి ఐ ఓ నుండి విద్యార్థులు చైతన్య మహిళా సంఘం నుండి పద్మ రాయలసీమ విద్యావంతుల వేదిక నుండి మహమూద్ ఇస్మాయిల్ దర్బార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

**బద్వేలు, డిసెంబర్ 10 ,ప్రభాతవార్త:**



బద్వేలు పట్టణంలోని నెల్లూరురోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్పస్వామి గ్రామోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటి నిర్వాహకులు రాగిమాను ప్రతాప్‌కుమార్, మునెయ్య, వేణు తదితర సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఈ ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్పస్వామి విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా కన్నుల పండువగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామోత్సవం వెంట నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. అంతకుముందు ఆలయంలో పెద్ద ఎత్తున హోమాలు, పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మంగళవారం నాటి ఊరేగింపు కార్యక్రమానికి పలువురు భక్తులు స్వాగతం పలుకుతూ నీరు వార పోసి స్వామివారికి స్వాగతం పలుకుతూ కాయ కర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.

## రెవెన్యూ సదస్సుకు 49 ఫిర్యాదులు

**తంబళ్లపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె సచివాలయంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు రైతుల నుంచి 49 ఫిర్యాదులు అందినట్లు తహసీల్దార్ హరిప్రసాద్ తెలిపారు. ఉదయం ప్రత్యేక అధికారి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు విశేష స్పందన లభించింది. రైతులు తమ భూములు రెవెన్యూ రికార్డులలో నమోదు చేయాలని 46 ఫిర్యాదులు వచ్చాయి. అదే విధంగా తమకు డికేటి భూములు పంపిణీ చేయాలని ఇరువురు దరఖాస్తు చేసుకోగా ఒకరు తమ భూమి ఆక్రమణ తొలగింపుపై ఫిర్యాదు అందింది. ఈ సమస్యలపై రెవెన్యూ గ్రామ సదస్సులో పలు సమస్యలకు పరిష్కారం అందించి జటిలమైన సమస్యలను త్వరలో ఈ రెవెన్యూ సదస్సులలో డీటీ రవీంద్ర, ఆర్ ఐ ముద్దుకృష్ణ, సర్వేయర్ నరేంద్ర, ఫారెస్ట్ అధికారి రామరాజు, వీఆర్వోలు, వీఆర్ఏలు, రైతులు, కక్షిదారులు పాల్గొన్నారు.

## సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

**దువ్వూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**



రైతులకు ఉన్న భూ సమస్యలు రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం అవుతాయని మండల తహసీల్దార్ ఇక్బాల్ బాష అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్ద జొన్నవరం గ్రామంలో భూ సమస్యలపై ప్రభుత్వం చుట్టూ తిరగకూడదని ప్రజల వద్దకే వెల్లి సమస్యను పరిష్కరించాలన్నదే ఈ సదస్సుల ఉద్దేశం అన్నారు. రెవెన్యూ సదస్సులో తమ భూములకు సంబంధించి 5మంది ధరఖాస్తులు అందగా వాటిని 45రోజుల రోపల పరిష్కరిస్తామన్నారు. ఈ సదస్సులో డిప్యూటి తహసీల్దార్ వేణుగోపాల్, కరీముల్లా, ఆర్ఐ జాన్సన్, సర్వేయర్ పద్మావతి పాల్గొన్నారు.

## 17వ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

**సద్దవటం, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

11వ బెటాలియన్‌లో జరుగుతున్న 17వ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2024 రసవత్తరంగా సాగుతున్నట్లు గౌరవ 11వ బెటాలియన్ ఇన్‌ఛార్జి కమాండెంట్ డి.నాగేశ్వరప్ప తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2 రోజులుగా వార్షిక క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 2వ రోజు మంగళవారం పరుగుల పోటీలు, టగ్‌ఆఫ్ వార్, డిస్కస్ త్రో, వాలీబాల్, జావెలిన్ త్రో, క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విజేతలకు ఫైనల్ పోటీలు నిర్వహించి శుక్రవారం ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామన్నారు.

## రెవెన్యూ సదస్సుకు విశేష స్పందన

**ఓబులవారిపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:**



మండలం బొమ్మవరంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభకు విశేష స్పందన లభించింది. తహసీల్దార్ శ్రీధర్‌రావు, యువ టీడీపీ నాయకులు గడ్డం చంగల్‌రాజు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో 60 సమస్యలపై వినతిపత్రాలు రావడంతో శాఖాపరమైన అధికారులకు పంపించి వీలైనంత త్వరలో ప్రజలు భూములు సంబంధించిన రైతులకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఏవైనా ఇబ్బందికర సమస్యలున్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే వాటిపై అధికారులు దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కార మార్గాలు చూపుతామన్నారు. మండల సర్వేయర్ నాగలక్ష్మి వెంటనే స్పందిస్తూ సమస్యలపైన తహసీల్దార్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరె రామ్మోహన్, వీఆర్వోలు అంబారపు శ్రీనివాసులు, చౌడవరం సుబ్బ నరసయ్య, సుధాకర్, నాగేంద్ర, రాజు, సుబ్బరాజు, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మిడ్‌డే మీల్స్‌పై విచారణ

**సద్దవటం, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

సిద్దవటం మండలంలోని పోలీసు బెటాలియన్ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నాణ్యత లోపించిందంటూ 3 రోజుల క్రితం నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి మీనాక్షి పలు రికార్డులు పరిశీలించగా మెనూ తనిఖీ చేసి స్కూలు హెడ్మాస్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం అందించకుండా అన్నం, రసం చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. వంట ఏజెన్సీపై నాణ్యత లోపం ఉందని అనేక మార్లు ఫిర్యాదులు చేసినా దానిని పట్టించుకోకుండా వంట ఏజెన్సీ వారిని వెనకేసుకొచ్చారు. ఇప్పటికైనా నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించమని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. మండల విద్యాశాఖాధికారి అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది

**పెండ్లిమర్రి, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి మండలంలోని చెన్నమరాజుపల్లి మరియు పాతసంగటిపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కడప వారు పాల్గొని రైతులకు పురుగు తెగుళ్ల యాజమాన్య పద్ధతుల గురించి ప్రకృతి వ్యవసాయం చేయడం వలన మన ఆరోగ్యం, మన భూమి సురక్షితంగా అందించాలని భూ సారం పెరగడానికి పచ్చిరొట్ట, ఎరువుల నవ ధాన్యం, అంతర పంటలు, జీవన వైవిధ్యం సంబంధించిన పంటలు 365 రోజులు భూమిని కప్పి ఉంచే పంటలు వేయాలని రైతులకు తెలియజేయడం జరిగింది. తరువాత వెల్ల టూరు మీ సేవ కేంద్రాలు సందర్శించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జీపీ ఓబులేసు, విస్తరణాధికారి గంగాధర్‌రెడ్డి, మాస్టర్ ట్రైనర్ గంగిరెడ్డి, గ్రామ వ్యవసాయకులు చిట్టి, రైతులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించుకోవాలి

**రాజుపాళెం,డిశంబరు10,ప్రభాతవార్త.**

మండల పరిదిలోని కూలూరు గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు ముఖ్యఅథిధిగా ఎమ్మెలే వరదరాజులరెడ్డి హాజరైనారు, ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదసుల ద్వారా ప్రజలు,రైతులు వారి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. పలువురు రైతులు భూసమస్య పరిష్కారంనకు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీకాంత్ నాయక్ ,తాసిల్దార వెంకటేశ్వర్లు,సర్పంచ్ శ్రీధర్,ఆర్ఐ హుశేన్‌రెడ్డి, విఆర్ఓ అశోక్‌కుమార్, తదితరులు పాల్గోన్నారు.



## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :**

మండలంలోని లింగాపురంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బిటెక్ ఫైనలియర్ అన్ని బ్రాంచులు వారికీ ఐసిటి అకాడమీ సమన్వయముతో హనీవెల్ సైబర్ సెక్యూరిటీ వారు నిర్వహించిన శిక్షణ తరగతులు అనంతరం కండక్ట్ చేసిన పరీక్షలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సరిఫికేట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమములో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒక్క రంగములో సైబర్ సెక్యూరిటీ కీలకమైనదని తెలిపారు. విద్యార్థులు అందుకున్న ఈ సెర్టిఫికెట్లు భవిష్యత్తులో ఉద్యోగ సాధనలో చాల ఉపయోగపడుతాయన్నారు. సర్టిఫికెట్లు ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి చేతుల మీదుగా హెచ్ఓడి ల సమక్షంలో అందజేశారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీరకళ్యాణ్‌రెడ్డి ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహా దీప దర్శన యాత్రకు ప్రత్యేక బస్సులు

**పీలేరు డిసెంబర్ 10 ప్రభాతవార్త ః**

తమిళనాడులోని అరుణాచలేశ్వర మహా దీప దర్శన యాత్రకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పీలేరు ఆర్టీసీ డిపో మేనేజర్ బండ్ల కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖిమహాదీప దర్శనం సకల పాప హరణంఖి అని విశ్వసించి అరుణాచలేశ్వర స్వామి దర్శనం, గిరి ప్రదక్షణ కోసం వెళ్లే భక్తులకు సౌకర్యంగా ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులను నడపాలని ఉన్నట్లు చెప్పారు. తిరువణ్ణామలైలోని అరుల్మిగు అరుణాచలేశ్వర్ ఆలయంలో మహా దీపంగా కొలిచే ఈ మహా దీప సందర్శన కోసం తమిళనాడు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. తిరువన్నామలై వచ్చు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గిరి ప్రదర్శన, స్వామివారి దర్శనానికి తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కనుక భక్తులు ఎవరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా గిరి ప్రదర్శన,స్వామివారి దర్శనం చేసుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈనెల 13న శుక్రవారం ఉదయం 6 గంటలకు పీలేరు నుండి అరుణాచలంకు ప్రత్యేక బస్సులు బయలుదేరుతాయని అన్నారు. సురక్షితమైన ప్రయాణం కోరుకునే యాత్రికుల కోసం తమ ఆర్టీసీ బస్సుల్లో రాను పోను టికెట్ ధర రూ.700లుగా సంస్థ నిర్ణయించిందని, గిరి ప్రదర్శన, స్వామివారి దర్శనం అనంతరం అదే రోజు రాత్రి 8 గంటలకు తిరిగు ప్రయాణం ఉంటుందని పేర్కొన్నారు. ప్రయాణికులు మరిన్ని వివరాల కోసం 9959225679, 9014700628, 9440992435, 7893152748 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారం

**:టీడీపీ సమన్వయకర్త రితేష్‌రెడ్డి**



**బద్వేలు, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి మార్గం సులభతరమని టీడీపి సమన్వయకర్త రితేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం పోరుమామిళ్ల మండలం, చిన్నాయపల్లె గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాల వైసీపీ పాలనలో ఎక్కడచూసినా భూ సమస్యలే ఎక్కువగా ఉన్నాయని ఏ సదస్సుకు వెళ్లినా ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయన్నారు. సామాన్యులకు వైసీపీ హయాంలో న్యాయం జరగలేదని, రెవెన్యూ కార్యాలయాలకు వెళ్లినా పరిష్కారం కాని సమస్యలు వేలల్లో ఉన్నాయన్నారు. ప్రజల సమస్యలను అద్యయనం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెల రోజులపాటు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి వీటిలో భూసమస్యలు పరిష్కారానికి తక్షణమే న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా ఈ మధ్య జరిగిన అనేక రెవెన్యూ సదస్సులలో ఎక్కడికి వెళ్లినా భూ సమస్యలే వస్తున్నాయన్నారు. గోపవరం మండలంలో అయితే రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి సమస్యలు కూడా చెప్పుకోలేని దుస్థితిలో ప్రజలు ఉన్నారని, ఇంత జరుగుతున్నా అప్పటి ప్రభుత్వం మౌనంగా ఉండడం బాధాకరమన్నారు. నేడు ఈ సదస్సుల ద్వారా అక్కడే సమస్యను పరిష్కరించేవిధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో జరిగే రెవెన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.

## ఎస్‌వీఈపీతో వ్యాపారవేత్తలుగా మహిళలు

**- బీపీఎం సునీల్**

**తంబళ్లపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె నియోజకవర్గంలోని మహిళలు, ఎస్వీఈపీ ప్రోగ్రాం ద్వారా భవిష్యత్తులో వ్యాపారవేత్తలుగా అవతరించడం ఖాయమని బ్లాక్ ప్రోగ్రాం మేనేజర్ సునీల్ ధీమాగా చెప్పారు. మంగళవారం ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో ఆరు మండలాల పీఆర్పీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బ్లాక్ రీసోర్స్ సెంటర్ నిర్వహణకు అధ్యక్షురాలుగా తంబళ్లపల్లె ఎమ్మెస్ ప్రెసిడెంట్ బి.రామలక్ష్మి, కురబలకోట ప్రెసిడెంట్ ఇంద్రజ కార్యదర్శిగా పెద్దమండెం ప్రెసిడెంట్ జరీనా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీపీఎం, ఏపీఎంలు మాట్లాడుతూ ఎస్వీఈపీ కార్యక్రమం ద్వారా ఆరు మండలాలలోని మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి ఆర్థిక మానవత్వం సాధించడానికి నిర్దేశించిన ఈ పథకం అన్నమయ్య జిల్లాలో తంబళ్లపల్లెలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణలో భాగంగా సీఆర్పీ, ఈపీలు 5323 మంది చిరు వ్యాపారులను గుర్తించడం జరిగిందని రాబోయే రోజుల్లో ప్రతి కుటుంబాన్ని సర్వే చేసి మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదడానికి ఈ పథకం దోహదపడుతుందన్నారు. ఈ పథకం ద్వారా ఎన్ఐఆర్‌డీలో శిక్షణ పొందిన సీఆర్పీలు ఈ సర్వే పూర్తి చేసి ప్రతి మహిళకు రూ.40వేలు నుంచి రూ.లక్ష వరకు రుణ సౌకర్యం అందించి తద్వారా వారు వ్యాపారవేత్తలుగా ఎదగడానికి సహకరిస్తామన్నారు. ఈనెల చివరి నాటికి సర్వే పూర్తి చేసి మహిళలకు రుణాలు పంపిణీ జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మహిళా సభ్యులు సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు రమణ, నరసింహులు, ఆదిలక్ష్మి, ఆరు మండలాల సీఆర్పీలు సీసీలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు చేయూతనివ్వటం అభినందనీయం

**ఎస్ఐ రమాదేవి**



పిల్లలకు పుస్తకాలు పంపిణి చేస్తున్న రేణుక

**మదనపల్లెక్రైం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

సాయిడ్రైవింగ్ స్కూల్ నిర్వాహకురాలు రేణుక అలియాస్ చిట్టి తన పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమ విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేయటం అభినందనీయమని ఎస్ఐ రమాదేవి తెలిపారు. మంగళవారం రేణుక పుట్టినరోజు పురష్కరించుకుని మదనపల్లె రూరల్ మండలం బసినికొండలోని కూరపర్తి సాయి చైతన్య స్రవంతి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్టులో వున్న అనాథ విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రేణుక డ్రైవింగ్ స్కూల్ నిర్వహిస్తూ ఎంతో మంది మహిళలకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వటం, రోడ్డుపై పడివున్న అనాథలను ఆదుకోవటంలో ముందుడటం, పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనటం సంతోషంగా వుందన్నారు. అలాగే ప్రతిఏటా తన పుట్టినరోజున ఎంతో మంది అనాథలకు సాయం చేయటం జరుగుతోందన్నారు. ప్రతిఒక్కరూ రేణుకను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్



**పీలేరు డిసెంబర్ 10 ప్రభాతవార్త ః**

2024 సిపిఎస్ విధానాన్ని రద్దు చేయండి ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా విజయవాడలో తలపెట్టిన పాత పెన్షన్ సాధన సభ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పచ్చార్ల సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఫ్యామిలీ పెన్షన్ మరియు గ్రాటిటీ జీవోలను తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అదేవిధంగా సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలని సిపిఎస్ ఉద్యోగస్తుల యొక్క కుటుంబాలలో చిరస్థాయిగా నిలిచిపోవాలని కోరారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎలక్షన్ సమయంలో సిపిఎస్ ఉద్యోగస్తులకు ఒక సంవత్సరంలోగా శాశ్వత పరిష్కారం అందిస్తామని తెలిపారు. కావున ఈ విషయాన్ని గుర్తు చేయాలనే ఉద్దేశంతో ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిపిఎస్ ఉద్యోగస్తులందరూ కూడా డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా తమ హక్కు అయినటువంటి పాత పెన్షన్ తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం సిపిఎస్ సాధన సభ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కూటమి సభ్యులు అందరూ కూడా ఆలోచించి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ దాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ విజయవాడలో పాల్గొన్నారు.

## నేడు ప్రమాణ స్వీకార మహోత్సవానికి కూటమి నాయకులు

## కార్యకర్తలు తరలిరండి.. ముక్కా రూపానందరెడ్డి

**ఓబులవారిపల్లె, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

నేడు కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న ముక్కా రూపానందరెడ్డి ఆత్మీయ సమావేశానికి రైల్వేకోడూరు నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలు, నాయకులు హాజరై ప్రమాణ స్వీకార మహోత్సవానికి విజయవంతం చేయాలని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ ముక్కారూపానందరెడ్డి పిలుపునిచ్చారు. కడప పట్టణంలోని ఆదిత్య కల్యాణ మండపం బైపాస్ రోడ్డు అశోక్‌నగర్ వద్ద 11 గంటలకు ప్రమాణ స్వీకారం జరుగుతుందని పేరు పేరునా అందరికీ ఆహ్వానం తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అతిరథ మహారథులందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తనయుడు సాయి వికాస్‌రెడ్డి కార్యకర్తలకు అభిమానులకు తెలిపారు.



## రేషన్ షాప్ డీలర్ల కోసం నోటిఫికేషన్

**పుల్లంపేట: డిసెంబర్ 10 (ప్రభాతవార్త)**

పుల్లంపేట మండలంలో రేషన్ షాప్ డీలర్ల కోసం నోటిఫికేషన్ నురాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం విడుదల చేసి నట్లు న పుల్లంపేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుశీల్ కుమార్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. పుల్లంపేట 1 డీలర్ కోసం ఓసీల ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాగే టీ.వీ.ఎన్.ఆర్. పురం చౌక దుకాణానికి బీసీ ఏ ఉమెన్, టేకమపల్లె చౌక దుకాణానికి ఓసి పీడబ్ల్యూ బీడీ, రంగంపల్లి చౌక దుకాణానికి ఎస్టీ మహిళ, కోనే గారి పల్లె చౌక దుకాణానికి ఓసి , వత్తలూరు చౌక దుకాణానికి ఎస్సీ, తిప్పాయపల్ల చాకు దుకాణానికి బీసీ ఏ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆ ప్రకటనలో కోరారు విద్యార్హతలు ఇంటర్మీడియట్ వయసు 18 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల లోపల డిసెంబరు 15వ తేదీ నాటికి ఉండాలని అందులో పేర్కొన్నారు. వాత పరీక్షలో 80 మార్కులు వచ్చినవారు డీలర్షిప్ తో అర్హులవి అందులో వివరించారు.

## బురదలో భయం భయంగా నడక

**బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 10 (ప్రభాతవార్త)**

మండల కేంద్రంలోని కొత్తూరు మెయిన్ రోడ్డు రెండవ వీధి పూర్తిగా బురదమయంగా మారిందని పిల్లలు మహిళలు వృద్దులు భయం భయంగా నడక సాగిస్తున్నారని టీడీపీ నాయకుడు ఆవుల దస్తగిరి పేర్కొన్నారు.దీంతో నిత్యం ఆ దారి గుండా ప్రయాణించే పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. బురదలో నానా తంటాలు పడాల్సి వస్తోందని అంటున్నారు. అంటువ్యాధులు వ్యాపించకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి, సంబంధిత అధికారులు స్పందించి నూతన రోడ్డు నిర్మించాలని గ్రామస్థలు కోరుతున్నారు.



